# శ్రీ గురుచరణకమలేభ్యో నమః

## హోలీ సాధనలు – 02-03-2026 మరియు చంద్ర గ్రహణ సాధన – 03-03-2026

## (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 3:20 నుండి సాయంత్రం 6:50 వరకు)

- భారత్, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా మొదలైన ప్రదేశాలలో కనిపిస్తుంది.
- భారత్ లో గ్రహణ సమయం – సూర్యాస్తమయం నుండి సాయంత్రం 6:50 వరకు.
- హైదరాబాద్ లో గ్రహణ సమయం సాయంత్రం 6:20 నుండి 6:50 వరకు ఉంది. కానీ సాధకులు సాయంత్రం 3:20 నుండి సాయంత్రం 6:50 వరకు సమయాన్ని ఉపయోగించుకోవచ్చు.

**– గురుకృప**

## హోలీ సాధనలు (02-03-2026)

సాధకులు తూర్పు దిశగా కూర్చుని, ఎదురుగా గురుదేవుల చిత్రపటాన్ని ఉంచి పంచోపచార పూజ చేసి సాధన ప్రారంభించాలి.

**1. స్వర్ణాకర్షణ గుటికా సాధన:** ఉద్యోగ ప్రాప్తి, ఆకస్మిక ధన లాభం, కొత్త వ్యాపారం మరియు వ్యాపార వృద్ధికి ఇది శ్రేష్ఠమైనది.

**విధానం:** సాధకుడు / సాధిక స్వర్ణాకర్షణ గుటికను సింధూరం మొదలైన వాటితో పంచోపచార పూజ చేసి, ఈ క్రింది మంత్రాన్ని 21 మాలల జపం కమలగట్టే (తామర గింజల) మాలతో లేదా ఏదైనా లక్ష్మీ మాలతో చేయాలి. నైవేద్యంలో మిఠాయిని ఉపయోగించాలి.

**మంత్రం:** || ఓం హ్రీం ధనధాన్యాధిపతయే స్వర్ణాకర్షణ కుబేరాయ సమృద్ధి దేహి దాపయ స్వాహా ||

**సామగ్రి :** కమలగట్టే (తామర గింజల) మాల లేదా ఏదైనా లక్ష్మీ మాల , స్వర్ణాకర్షణ గుటిక

**జప సంఖ్య :** 21 మాలలు

## 2. హిరణ్య గర్భ లక్ష్మీ ప్రయోగం:

**విధానం:** లక్ష్మీ యంత్రాన్ని పుష్ప ఆసనంపై స్థాపించి కమలగట్టే (తామర గింజల) మాలతో 21 మాలల జపం చేయాలి. ఈ ప్రయోగం లక్ష్మీ కృప, ఇంట్లో శాంతి మరియు సౌభాగ్య వృద్ధి కోసం శ్రేష్ఠమైనదిగా పరిగణించబడింది.

**మంత్రం:** || ఓం శ్రీం హ్రీం క్లీం శ్రీం ఓం నమః ||

**సామగ్రి:** కమలగట్టే (తామర గింజల) మాల, ఏదైనా లక్ష్మీ యంత్రం

**జప సంఖ్య:** 21 మాలలు

**3. కాళీ సాధన:** శత్రు బాధల నివారణ, భయ నివారణ, రోగ నాశనం మరియు భూత-ప్రేత బాధల నుండి ముక్తి కొరకు.

**విధానం:**దీని కోసం కాళీ యంత్రాన్ని మరియు కాళీ హకీక్ మాలను తన ఎదురుగా ఉంచుకుని వాటిని పూజించాలి. నూనె దీపం, ధూపం మొదలైన వాటితో పంచోపచార పూజ చేసి, నుదుటిపై సింధూర తిలకం ధరించి 21 మాలల మంత్ర జపం చేయాలి.సాధన పుర్థి అయిన తర్వత సామగ్రిని విసర్జించి పూర్తి చేయాలి.

**మంత్రం:** || క్రీం హూం హ్రీం ఫట్ స్వాహా ||

**సామగ్రి :** కాళీ యంత్రం, కాళీ హకీక్ మాల

**జప సంఖ్య** : 21 మాలలు

## 4. శీఘ్ర భాగ్యోదయ సాధన:

**విధానం:** సాధకుడు గురు పూజ చేసి, గురు మంత్రం 4 మాలల జపం చేసి, స్ఫటిక మాలతో 21 మాలల జపం చేస్తే, శీఘ్ర భాగ్యోదయం కలగాలనే కోరిక నెరవేరుతుంది మరియు మనోవాంఛిత కార్యాలు సంపూర్ణమవుతాయి.

**మంత్రం:** || ఓం హ్రీం భాగ్యోదయం నిఖిలేశ్వరాయ నమః ||

**సామగ్రి:** స్ఫటిక మాల

**జప సంఖ్య:** 21 మాలలు

## 5. రాహు – కేతు దోష నివారణ (హోలికా ప్రయోగం):

**విధానం:** నల్ల మినుములతో మూడు రాశులు చేసి, వాటిపై మూడు పోకచెక్కలు (సుపారి) ఉంచి హోలిక, రాహు మరియు కేతువులను ఆవాహన చేయాలి. 'గ్రహ బాధానివారణ మాల'తో 18 మాలల జపం చేసి, తర్వాత ఆ సామాగ్రిని నది లేదా చెరువులో విసర్జించాలి.

**మంత్రం:** || క్లీం హోలికాయై క్లీం ||

**సామగ్రి:** గ్రహ బాధా నివారణ మాల, నల్ల మినుములు (కాలి ఉడిద్).

**జప సంఖ్య:** 18 మాలలు.

## 6.శీఘ్ర వివాహం, సౌందర్య వృద్ధి, అప్సర సిద్ధి మరియు ఆకస్మిక ధన ప్రాప్తి కోసం:

### అప్సర సాధన:

**విధానం:** అప్సర యంత్రం మరియు గులాబీ హకీక్ మాలను శుద్ధ జలంతో శుభ్రం చేసి, మీ ఎదురుగా పుష్పాలతో చేసిన ఆసనంపై ప్రతిష్టించాలి. వీటికి అష్టగంధం, అత్తరు (ఈతర్) వంటి వాటితో పూజ పూర్తి చేసి, మీ కోరికను తెలియజేస్తూ 21 మాలల జపం చేయాలి. సాధన లేదా ప్రయోగం పూర్తయిన తర్వాత, ఆ సామగ్రిని ఏదైనా శివాలయంలో సమర్పించాలి లేదా మర్రి చెట్టు (వట వృక్షం) కింద ఉంచాలి.

**మంత్రం:** || ఓం శ్రీం కాంచనమాలే ఆగచ్ఛాగచ్ఛ స్వాహా ||

**సామగ్రి:** అప్సర యంత్రం మరియు గులాబీ హకీక్ మాల.

**జప సంఖ్య:** 21 మాలలు.

## 7. రోగ నాశన ప్రయోగం:

**విధానం:** పారద శివలింగంపై త్రాటకం చేస్తూ రుద్రాక్ష మాలతో 11 మాలల జపం చేయాలి. ప్రతి మాల తర్వాత 10 సార్లు భస్త్రికా ప్రాణాయామం చేయాలి. హోలీ రోజు ప్రారంభించి 15 రోజుల పాటు నిత్యం చేయాలి.

**మంత్రం:** || ఓం హ్రీం హ్రీం సర్వ రోగ నాశాయ ఫట్ ||

**సామగ్రి:** పారద శివలింగం, రుద్రాక్ష మాల.

**జప సంఖ్య:** 11 మాలలు.

# చంద్ర గ్రహణ సాధన – 03-03-2026

**సాధకులు (స్త్రీ లేదా పురుషులు):** తూర్పు దిశగా ముఖం చేసి కూర్చుని, ఎదురుగా గురువు గారి చిత్రాన్ని ఉంచి, పంచోపచార పూజ చేసి, 5 మాలల గురు మంత్ర జపం చేసిన తర్వాతే సాధనను ప్రారంభించాలి.

## 1) ఆకర్షణ ప్రయోగం:

**విధానం:** గ్రహణ కాలంలో వైజయంతి మాలతో 24 మాలల జపం చేయాలి. జపం పూర్తయిన తర్వాత ఆ మాలను మెడలో ధరించడం వల్ల ఆకర్షణ శక్తి పెరుగుతుంది.

**మంత్రం:** || ఓం నమో భగవతే వాసుదేవాయ ||

**సామగ్రి:** వైజయంతి మాల.

**జప సంఖ్య:** 24 మాలలు.

## 2) నవగ్రహ సాధన:

**విధానం:** సూర్యుని తేజస్సు, చంద్రుని శీతలత్వం పొందడానికి మరియు గ్రహ పీడల నివారణ కోసం, తాంత్రోక్త నవగ్రహ స్తోత్రాన్ని 27 సార్లు పాఠించాలి (చదవాలి). ఆ తర్వాత తాంత్రోక్త కొబ్బరికాయను ఏదైనా దేవాలయంలో సమర్పించాలి. నవగ్రహ ముద్రికను (ఉంగరాన్ని) 27 రోజుల పాటు ధరించాలి.

## గ్రహ కవచ స్తోత్ర

ఓం హ్రాం హ్రీం స: మే శిర: పాతు శ్రీ సూర్య గ్రహ పతి: |

ఓం ఘౌం సౌం ఔం మే ముఖం పాతు శ్రీ చంద్రో గ్రహ రాజక: |

ఓం హ్రాం హ్రీం హ్రాం స: కరౌ పాతు గ్రహ సేనాపతి: కుజ: |

పాయాదంశం ఓం హ్రౌం హ్రౌం హ్రాం స: పాదౌ జ్ఞో నృపబాలక: |

ఓం ఔం ఔం ఔం స: కటిం పాతు పాయాదమరపూజిత: |

ఓం హ్రౌం హ్రీం స: దైత్య పూజ్యో హృదయం పరిరక్షతు |

ఓం శౌం శౌం సః పాతు నాభిం మే గ్రహ ప్రేష్య: శనైశ్చర: |

ఓం ఛౌం ఛాం ఛౌం సః కంఠ దేశం శ్రీ రాహుర్దేవమర్దక: |

ఓం ఫౌం ఫాం ఫౌం సః శిఖీ పాతు సర్వాంగమభితోऽవతు |

గ్రహాశ్చైతే భోగ దేహా నిత్యాస్తు స్ఫుటిత గ్రహా: |

ఏతదశాంశ సంభూతా: పాంతు నిత్యం తు దుర్జనాత్ |

అక్షయం కవచం పుణ్యం సూర్యాది గ్రహ దైవతమ్ |

పఠేద్ వా పాఠయేద్ వాపి ధారయేద్ యో జన: శుచిః |

స సిద్ధిం ప్రాప్నుయాదిష్టాం దుర్లభాం త్రిదశస్తుయామ్ |

తవ స్నేహ వశాదుక్తం జగన్మంగళ కారకమ్ |

గ్రహ యంత్రాన్వితం కృత్వాభీష్టమక్షయమాప్నుయాత్ |

## 3) సంకట, పీడ మరియు బాధా నివారణ – దుర్గా సాధన:

**విధానం**: ఏడాది పొడవునా ఎదురయ్యే అన్ని రకాల సంకటాలు, పీడల నుండి రక్షణ పొందడానికి మరియు రాబోయే ఆటంకాలను ముందుగానే పసిగట్టే శక్తి కోసం ఈ సాధన చేయాలి. ముంగ (పగడపు) మాల లేదా చండీ మాలతో 21 మాలల జపం చేయాలి.

**మంత్రం:** || ఓం చండే ఫు: ||

**సామగ్రి**: ముంగ (పగడపు) మాల లేదా చండీ మాల.

**జప సంఖ్య:** 21 మాలలు.

సాధకులు హోలీ మరియు గ్రహణ కాలంలో పైన పేర్కొన్న సాధనలతో పాటు, గతంలో చేసిన పాత సాధనలను కూడా తిరిగి పూర్తి చేయవచ్చు. ఈ పర్వదినాలలో ఒకటి కంటే ఎక్కువ సాధనలు చేస్తూ సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవచ్చు.

- **హోలీ సాధన సమయం:** సూర్యాస్తమయం నుండి మరుసటి రోజు సూర్యోదయం వరకు ఉంటుంది.
- **చంద్ర గ్రహణ కాలం:** ఈసారి గ్రహణ సమయం **సాయంత్రం 3:20 నుండి సాయంత్రం 6:50 వరకు** ఉంటుంది.

**– గురుకృప**

★★★★★★★★★★